పథకాల అమలులో స్పష్టమైన అవగాహన ఉండాలి: కలెక్టర్

కలెక్టరేట్, జనవరి 15 : రాష్ట్ర ప్రభుత్వం చేపట్టనున్న పలు సంక్షేమ పథకాల అమలుపై అధికారులకు స్పష్టమైన అవగాహన ఉండాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే విధి విధానాలు విడుదల చేసిన నేపథ్యంలో, బుధవారం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ అని, దీనిపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ పథకాల లబ్ధి పొందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు ప్రపుల్ దేశాయ్, లక్ష్మీకిరణ్, ఆర్డీవోలు కె.మహేశ్వర్, రమేశ్, మున్సిపల్, రెవెన్యూ అధికారులు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలుపై అవగాహన

కార్పొరేషన్/శంకరపట్నం/రామడుగు/వీణవంక/చొప్పదండి/గంగాధర/కరీంనగర్ రూరల్, జనవరి15: ప్రభుత్వ నూతన పథకాల అమలుకు సంబంధించిన విధి విధానాలపై శంకరపట్నం, రామడుగు, వీణవంక, చొప్పదండి, గంగాధర, కరీంనగర్ రూరల్ మండల పరిషత్ కార్యాలయాల్లో బుధవారం ప్రత్యేకాధికారులు, జిల్లా అధికారులు అవగాహన సమావేశాలు నిర్వహించారు. అలాగే, నగరంలోని కళాభారతిలో నగరపాలక సంస్థ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ సమీక్ష చేశారు. పథకాలకు అర్హుల ఎంపికకు సంబంధించి అధికారులు, సిబ్బందికి సలహాలు, సూచనలతో దిశా నిర్దేశం చేశారు. ఆయా కార్యక్రమాల్లో నగరపాలక సంస్థ అధికారులు, ఆయా మండలాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మన్నెంపల్లి కెనాల్ బాధితులకు బియ్యం వితరణ

బాధిత కుటుంబాలకు బియ్యం అందజేస్తున్న రావుల రమేశ్

తిమ్మాపూర్,జనవరి15: మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో ఇటీవల డీ4 కెనాల్ గండి పడి ముంపునకు గురై ఇబ్బందులు పడిన 30కుటుంబాలకు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, నుస్తులాపూర్ మాజీ సర్పంచ్ రావుల రమేశ్ 26కిలోల చొప్పున బియ్యం బస్తాలు పంపిణీ చేశారు. కెనాల్‌కు తరచూ గండి పడుతుండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. కెనల్ ముంపు బాధితులకు ఇండ్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కెనాల్ గండి పూడ్చివేత పనులను స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. బీఆర్ఎస్ గ్రామాధ్యక్షుడు, మాజీ ఉపసర్పంచ్ పొన్నం అనిల్‌గౌడ్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. బేతి శ్రీనివాస్‌రెడ్డి, నార్ల అశోక్, నాంపల్లి శంకర్, పెట్టం రమేశ్, బీనపల్లి రాజయ్య, సుదగోని సదయ్య, దరిపల్లి వేణుకుమార్, కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

17న గద్దర్ విగ్రహ ఏర్పాటు కమిటీ సన్నాహక సమావేశం

కమాన్‌చౌరస్తా, జనవరి 15: ఈనెల 17న సామాజిక ఉద్యమకళాకారుడు, ప్రజాయుద్ధనౌక గద్దర్ విగ్రహ ఏర్పాటు కమిటీ కరీంనగర్ నియోజకవర్గ సన్నాహక సమావేశం కరీంనగర్ మల్టీప్లెక్స్ ఎదురుగా ఉన్న ఫిలింభవన్‌లో నిర్వహించనున్నట్లు గద్దర్ గళం రాష్ట్ర ఉపాధ్యక్షుడు, గద్దర్ విగ్రహ ఏర్పాటు కమిటీ చైర్మన్ గజ్జెల స్వామి తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ సమావేశం కొనసాగుతుందని, కవులు, కళాకారులు, అభిమానులు, కుల, యువజన సంఘాలు, మేధావులు, రచయితలు హాజరుకావాలని ఒక ప్రకటనలో కోరారు.

పేద మహిళలకు చీరలు కానుక

విద్యానగర్, జనవరి 15: జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఇండ్ల ఎదుట అందమైన ముగ్గులు వేసిన పేద మహిళల ఇంటికి వెళ్లి చీర కానుకగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు చకిలం స్వప్నా శ్రీనివాస్, పాల్గొన్నారు.

24న స్మార్ట్‌సిటీ ప్రాజెక్టుల ప్రారంభోత్సవం

హాజరు కానున్న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి • మేయర్ సునీల్ రావు వెల్లడి

కార్పొరేషన్, జనవరి 15: కరీంనగర్‌లో స్మార్ట్ సిటీ ప్రాజెక్టు కింద చేపట్టిన పలు అభివృద్ధి పనులను ఈనెల 24న కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నట్లు నగర మేయర్ యాదగిరి సునీల్‌రావు తెలిపారు. ఈ మేరకు మంత్రి పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను బుధవారం స్థానిక హౌసింగ్‌బోర్డు కాలనీలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కేంద్ర మంత్రితో పాటు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్, రాష్ట్ర మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, స్థానిక ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ హాజరవుతారని తెలిపారు. స్మార్ట్‌సిటీ కింద చేపట్టిన మల్టీపర్పస్ స్కూల్ పార్కు, స్పోర్ట్స్ కమర్షియల్ కాంప్లెక్స్, ప్రభుత్వ పాఠశాలల్లో ఈ-క్లాస్ రూంలు, హౌసింగ్‌బోర్డు రిజర్వాయర్

నగర కమిషన్‌తో కలిసి సభా స్థలాన్ని పరిశీలిస్తున్న మేయర్ యాదగిరి సునీల్‌రావు

పరిధిలో పైలెట్ ప్రాజెక్టుగా చేపడుతున్న 24 గంటల మంచినీటి సరఫరాను ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ ప్రారంభోత్సవం సందర్భంగా హౌసింగ్‌బోర్డు కాలనీలో సమావేశం ఏర్పాటు చేయనుండగా, దీనికి సంబంధించిన ఏర్పాట్లను వేగంగా పూర్తి చేయాలని ఇప్పటికే అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్, కార్పొరేటర్ ఆకుల పద్మా ప్రకాశ్, డీఈ ఓం ప్రకాశ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ శ్రేణుల ముందస్తు అరెస్ట్

మానకొండూర్/ హుజూరాబాద్/వీణవంక/గంగాధర/ చిగురుమామిడి, జనవరి 15: బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి అరెస్ట్ నేపథ్యంలో ఆయనకు మద్దతుగా కరీంనగర్ తరలివెళ్లకుండా ఉండేందుకు జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. సోమవారం అర్ధ రాత్రి నుంచి మంగళవారం వేకువజాము వరకు పలువురిని అదుపులోకి తీసుకుని పోలీస్టేషన్లకు తరలించారు. రెండుమూడు గంటలు పోలీస్‌స్టేషన్‌లో ఉంచుకొని, తర్వాత సొంత పూచీకత్తుపై వదిలిపెట్టారు. మానకొండూర్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణారావును హౌస్ అరెస్ట్ చేశారు. అలాగే, మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు పిట్టల మధు, నెల్లి శంకర్, రాచకట్ల వెంకట స్వామి, కొమ్ము రవి, ఇస్కుల్ల ఆంజనేయులు, బొల్లం అనిల్‌ను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హుజూరాబాద్‌లో అరెస్ట్ అయిన వారిలో నాయకులు బండ శ్రీనివాస్, ఎడవెల్లి కొండల్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, కొలిపాక శ్రీనివాస్, క్రసర్ రవీందర్ రావు, ఎండీ అమ్జద్, రమేశ్, కుమార్, పంజాల సదానందం ఉన్నారు. ఉదయాన్నే ఇంటికి వెళ్లి కొందరిని, వాకింగ్ చేస్తుంటే మరి కొందరిని అదుపులోకి తీసుకున్నారు. వీణవంక మండలంలో అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచులు చదువు లక్ష్మీమహేందర్ రెడ్డి, పొదిల జ్యోతి-రమేశ్, కొత్తిరెడ్డి కాంతా రెడ్డి, నాయకులు కర్ర కొండల్‌రెడ్డి, వోరెం క్రాంతి, శ్రీధర్‌రెడ్డి, నీల పున్నంచందర్, చరణ్ ఉన్నారు. గంగాధర మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి గంగాధర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మేచినేని నవీన్‌రావు మాట్లాడుతూ, ప్రశ్నిస్తే కేసులు పెట్టడం, రాష్ట్రంలో జరుగుతున్న అరెస్టులు నిరంకుశానికి నిదర్శనమన్నారు. ఇక్కడ మాజీ సర్పంచులు మడ్లపెల్లి గంగాధర్, ఎండీ నజీర్ తదితరులు ఉన్నారు. చిగురుమామిడిలో పోలీసులు ముందస్తుగా మండల నాయకులు ఆకవరం శివప్రసాద్, ఎండీ సర్వర్ పాషా, పెసరి రాజేశం, బోయిని శ్రీనివాస్, సన్నీల్ల వెంకటేశం, దుడ్డేల లక్ష్మీనారాయణ, మంకాలి కొమురయ్య, శ్యామకూర సంపత్ రెడ్డి తదితరులను అదుపులోకి తీసుకున్నారు. కాగా, హుజూరాబాద్ ఎమ్మెల్యేపై పోలీసులు కక్షపూరితంగా వ్యవహరిస్తూ అరెస్టు చేయడం సరికాదని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మామిడి అంజయ్య పేర్కొన్నారు.

చొప్పదండి ఎమ్మెల్యే వ్యాఖ్యలు గర్హనీయం

కలెక్టరేట్, జనవరి 15 : హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చేసిన వ్యాఖ్యలు గర్హనీయమని ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక నగర శాఖ అధ్యక్షుడు మైలారపు శ్యాంకుమార్ అన్నారు. బుధవారం నగరంలోని ఆ సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ, చట్టసభలో ప్రాతినిధ్యం వహిస్తున్న తోటి ఎమ్మెల్యే పట్ల శిఖండి అంటూ మాట్లాడడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కల్గించినట్లేనన్నారు. ఎదుటి వారు తప్పుచేస్తే వాటిని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లాల్సిన అధికారపార్టీ ఎమ్మెల్యే ఇష్టారాజ్యంగా వ్యవహరించడం సబబు కాదన్నారు. విమర్శలు చేయడం మాని నియోజకవర్గ ప్రజలకు తానిచ్చిన హామీలు అమలు చేయడంపై దృష్టి సారించాలని హితవు పలికారు. సమావేశంలో పీపీవీ ప్రతినిధులు రాంకుమార్, రజనీకర్, తీగల సాయికృష్ణ, కొంకట వెంకటస్వామితో పాటు పలువురు పాల్గొన్నారు.

యూనివర్సిటీ అభివృద్ధికి చేయూతనివ్వండి

రాష్ట్ర ఎడ్యుకేషన్ సెక్రటరికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వీసీ ఉమేశ్ కుమార్

కమాన్‌చౌరస్తా, జనవరి 15 : రాష్ట్ర ఎడ్యుకేషన్ సెక్రటరీ డాక్టర్ యోగిత రాణిని బుధవారం శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ యూ ఉమేశ్ కుమార్ సచివాలయంలోని ఆమె కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. యూనివర్సిటీ అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. శాతవాహన యూనివర్సిటీ అభివృద్ధికి చేయూతనివ్వాలని వీసీ కోరారు.

పసుపు బోర్డుతో రైతులకు అనేక ప్రయోజనాలు

విద్యానగర్, జనవరి 15 : నిజామాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటుతో పసుపు పండించే రైతులకు అనేక ప్రయోజనాలు ఉంటాయని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. నిజామాబాద్‌లో పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర వాణిజ్యశాఖ మంత్రి పీయూష్ గోయల్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఢిల్లీ నుంచి వర్చువల్‌గా ప్రారంభించగా, కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్‌లోని తన కార్యాలయం నుంచి వర్చువల్‌గా పాల్గొని ప్రసంగించారు. బోర్డు ఏర్పాటు కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు.

పార్కుల నిర్వహణకు టెండర్‌దారుల ఎంపిక

కార్పొరేషన్, జనవరి 15: స్మార్ట్ సిటీలో భాగంగా నగరంలో అభివృద్ధి చేసిన జ్యోతిబాపూలే పార్క్, మల్టీపర్పస్ పార్క్ లీజు టెండర్ బాక్సును బుధవారం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో తెరిచారు. రెండు పార్కులకు టెండర్లు వేసిన టెండర్ దారుల సమక్షంలోనే కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ బాక్సును ఓపెన్ చేసి.. టెండర్ పత్రాలను పరిశీలించారు. జ్యోతిబాపూలే పార్కు నిర్వహణకు ఎస్.ఆర్ డెకొరేషన్, మల్టీపర్పస్ పార్కుకు కిరణ్ అనే టెండర్ దారులను గుర్తించారు. నగర పాలక సంస్థ నిబంధనల ప్రకారం పార్కుల నిర్వహణ చేపట్టాలన్నారు. ఒప్పందం చేసుకున్న తర్వాతే పార్కులను టెండర్ దారులకు అప్పగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో డీఈ వెంకటేశ్వర్లు, అయూబ్ ఖాన్, ఏఈ సతీశ్ పాల్గొన్నారు.

ప్రయాణికుల రద్దీని పర్యవేక్షించిన ఆర్ఎం

తెలంగాణచౌక్, జనవరి 15: సంక్రాంతి పండుగ అనంతరం తిరిగి వెళ్తున్న ప్రయాణికులతో ఆర్టీసీ బస్టాండ్ బుధవారం సందడిగా మారింది. ముఖ్యంగా సాయంత్రం నుంచి వివిధ గమ్యస్థానాలకు వెళ్లాల్సిన ప్రయాణికులతో నిండిపోయింది. హైదరాబాద్ వైపు వెళ్లే ప్రయాణికులు ఎక్కువగా ఉండడంతో బుధవారం అదనపు బస్సులను నడిపించారు. ఈ సందర్భంగా ప్రయాణికుల రద్దీని ఆర్ఎం రాజు పరిశీలించారు. అన్ని రూట్లలో రద్దీకి అనుగుణంగా బస్సులను నడిపించాలని ఏటీఎం సురేశ్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఆర్ఎం భూపతిరెడ్డి, సిబ్బంది ఉన్నారు.

ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలి

తెలంగాణచౌక్, జనవరి 15: శ్రీసత్యసాయి సేవా సంస్థల ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలని శ్రీసత్యసాయి సేవా సంస్థల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పాత్తేపు లింగమూర్తి బుధవారం ఒక ప్రకటనలో సూచించారు. హైదరాబాద్, పుట్టపర్తి, బెంగళూర్ నగరాల్లో ఓపీ, సర్జరీలు, ఇన్‌పేషెంట్ సర్వీసులను ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

అనుమతి లేని పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలి

తెలంగాణచౌక్, జనవరి15: అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా వెలసిన పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు కుతాడి శివరాజ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ కార్యాలయంలో బుధవారం ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, నగర పరిధిలో అనేక క్రషర్, సిమెంట్, మట్టి ఇటుక బట్టీలు, క్వారీ పరిశ్రమలు ప్రభుత్వ అనుమతి లేకుండా నడుస్తున్నాయని తెలిపారు.

పద్మశాలీ ఉద్యోగుల సంఘం ఆవిష్కరణ

తెలంగాణచౌక్, జనవరి 15: తెలంగాణ పద్మశాలీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం 2025 క్యాలెండర్‌ను కలెక్టరేట్‌లోని ఆర్డీవో క్యాంపు కార్యాలయంలో ఆర్డీవో మహేశ్వర్ బుధవారం ఆవిష్కరించారు. క్యాలెండర్‌ను రూపొందించిన సంఘం నాయకులను అభినందించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చిరంజీవి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, అసోసియేట్ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్, నాయకులు కుమారస్వామి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలపై అవగాహన

సైదాపూర్, జనవరి 15: రాష్ట్రంలోని వివిధ గురుకులాల్లో ప్రవేశాలపై సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి, పెరికపల్లి గ్రామాల్లో మల్లాపూర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అధ్యాపకులు బుధవారం అవగాహన కల్పించారు. వచ్చే విద్యాసంవత్సరానికి ప్రభుత్వం ఆయా గురుకులాల్లో వివిధ తరగతుల్లో ఖాళీల భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేసిందని పేర్కొన్నారు. వాటి కోసం ఫిబ్రవరి 1లోగా దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష అదే నెల 23న ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధ్యాపకురాలు ఎం అనూష, నాయకులు గుండారపు శ్రీనివాస్, ముత్యాల మల్లేశ్, కాశవేణి రవీందర్, రామాచారి, ఆడేపు రాజు, కానుగంటి భిక్షపతి, వీరన్న ఉన్నారు.

ప్రమాదానికి కారకుడిపై కేసు

తిమ్మాపూర్, జనవరి 15: ప్రమాదానికి కారణమైన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఎల్ఎండీ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. తిమ్మాపూర్ గ్రామానికి చెందిన తక్కిటి దామోదర్‌రెడ్డి అనే వ్యక్తి గత నెల 14న పాలం వద్దకు బైక్‌పై వెళ్తున్నాడు. ఊర చెరువు వద్దకు చేరుకోగానే, బాబులు అనే వ్యక్తి బైక్‌పై ఎదురుగా అతివేగంగా వచ్చి ఢీ కొట్టాడు. దామోదర్‌రెడ్డికి గాయాలు కావడంతో కుటుంబ సభ్యులు హాస్పిటల్‌లో చూపించారు. అనంతరం గాయాలు తీవ్రమవడంతో తిరిగి హాస్పిటల్‌లో చేర్పించి చికిత్స చేయించారు. అయినా నయం కాకపోవడంతో వైద్యుల సూచనతో ఈనెల 3న హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌కు తరలించగా అక్కడి వైద్యులు కాలుకు ఇన్‌ఫెక్షన్ సోకిందని, తప్పనిసరి తొలగించాలని చెప్పారు. ఈ నెల 4న కాలు తొలగించారు. బాధితుడి కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

స్వచ్ఛంద సంస్థకు విరాళం

కొత్తపల్లి, జనవరి 15: ఖాధీమన్ ఇ మిలాత్ స్వచ్ఛంద సంస్థకు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సత్తు మల్లేశ్ రూ 50వేల విరాళం అందించారు. బుధవారం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 105 మంది వితంతువులకు పెన్షన్లు, దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టగా, ముఖ్య అతిథిగా హాజరైన చైర్మన్.. సంస్థ చేస్తున్న సామాజిక సేవలను ప్రశంసించి తనవంతు సహాయంగా విరాళం అందించి ప్రోత్సహించారు. కార్యక్రమంలో ఎన్జీవో కార్యదర్శి అబ్దుల్ సమాద్, నవాబ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఊరంతా స్వీట్ల పంపిణీ

తిమ్మాపూర్, జనవరి 15: సంక్రాంతి పండుగను పురస్కరించుకొని తిమ్మాపూర్ గ్రామంలో ఎస్ఆర్ఆర్ రియల్టర్స్ పోలు రమేశ్, రాము ఊరంతా స్వీట్లు పంపిణీ చేశారు. గ్రామంలోని సుమారు 1600 కుటుంబాలకు ఇంటింటికీ వెళ్లి అందజేశారు. పండుగ వాతావరణం కల్పించడం కోసం ప్రతి ఇంటికీ స్వీట్లు పంచామని రాము, రమేశ్ తెలిపారు.

చందాలతో పారిశుధ్య కార్మికుడి అంత్యక్రియలు

మానకొండూర్ రూరల్, జనవరి 15: మండలంలోని నిజాయితిగూడెం గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికుడు జిల్లా ప్రభాకర్ (40) మంగళవారం రాత్రి గుండెపోటుతో మృతి చెందగా, అతడి కుటుంబ ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉండడంతో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు చందాలు పోగు చేసి బుధవారం అంత్యక్రియలు పూర్తి చేశారు. మృతుడికి భార్య సుమలత, ఇద్దర్లు కూతుర్లు కీర్తన, అక్షర ఉన్నారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు, పద్మశాలీ సంఘం గ్రామాధ్యక్షుడు ఆడెపు రమేశ్, పలువురు గ్రామస్తులు కోరుతున్నారు.

మాదిగల మహా ప్రదర్శనకు తరలిరావాలి

హుజూరాబాద్ టౌన్/వీణవంక, , జనవరి 15: ఎస్సీ వర్గీకరణ కోసం ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన వెయ్యి గొంతులు-లక్ష డప్పుల మాదిగల మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం కళాకారుడు రామంచ భరత్ ఆధ్వర్యంలో పలువురు డప్పు కళాకారులు హుజూరాబాద్ పట్టణం, వీణవంక మండల కేంద్రంలో కవాతు నిర్వహించారు. కులబాంధవులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

సన్నాహక సదస్సు విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, జనవరి 15: ఈనెల 19 నగరంలో నిర్వహిస్తున్న 'వెయ్యి గొంతులు.. లక్షల డప్పులు' సన్నాహక సదస్సును విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు బెజ్జంకి అనిల్ మాదిగ పిలుపునిచ్చారు. నగరంలోని ప్రెస్ భవనంలో బుధవారం నిర్వహించిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సన్నాహక సదస్సుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కృష్ణ మాదిగ ముఖ్యఅతిథిగా హాజరుకానున్నరని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని మాదిగ సంఘాలు, అనుబంధ సంస్థల నాయకులు అధిక సంఖ్యలో సదస్సులో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, శ్రీనివాస్, కొమురన్న, నవీన్, నరేశ్, గోపి, మల్లేశం పాల్గొన్నారు.

నిబంధనలు పాటించకపోతే లైసెన్స్ తొలగిస్తాం

తిమ్మాపూర్, జనవరి15: మండల కేంద్రంలోని జిల్లా రవాణా కార్యాలయంలో రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా రవాణా శాఖ సేవల కోసం వచ్చిన వాహనదారులు, తదితరులకు డీటీవో శ్రీకాంత్‌చక్రవర్తి అవగాహన కల్పించారు. ప్రతి వాహనదారుడు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలని సూచించారు. నిబంధనలు పాటించనివారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని, లైసెన్స్ తొలగిస్తామని హెచ్చరించారు. డ్రైవింగ్ చేసేటప్పుడు ఏకాగ్రతతో ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో ఎంవీఐ రవికుమార్, ఏఎంవీఐలు స్రవంతి, హరితయాదవ్, సిబ్బంది పాల్గొన్నారు.

విలీన గ్రామాల కూలీలకు భరోసా వర్తింపజేయాలి

కలెక్టరేట్, జనవరి 15 : మున్సిపాలిటీల్లో విలీనమైన పలు గ్రామాల్లోని ఉపాధి కూలీలకు కూడా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం వర్తింపజేయాలని ఉపాధి కూలీల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గోషిక వెంకటేశ్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని వావిలాలపల్లిలో గల ఆసంఘం జిల్లా శాఖ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర విధానాలతో సంబంధం లేకుండా భూమి లేని వ్యవసాయ కూలీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ మేరకు ఇందిరమ్మ భరోసా పథకం అమలు చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం నాయకులు మహ్మద్ రజాక్, మారుపాక రమేశ్, కోల మల్లారెడ్డి, ఆకునూరి రాకేశ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

ముగిసిన బీపీఎల్ క్రికెట్ టోర్నీ

చొప్పదండి, జనవరి15: భూపాలపట్నంలో బీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. సీనియర్స్ విభాగంలో గొల్లపల్లి టీమ్ విజయం సాధించగా, ఆదర్శ్ టీమ్ రన్నరప్‌గా నిలిచింది. జూనియర్స్‌లో స్టార్ 2 టీమ్ గెలుపొందగా, గొల్లపల్లి టీమ్ రన్నరప్‌గా నిలిచింది. అనంతరం విజేత జట్లకు 5వేల నగదుతో పాటు ట్రోఫీ, రన్నరప్ జట్లకు 3 వేల నగదుతో పాటు ట్రోఫీని ఆర్గనైజర్, మాజీ వైస్ ఎంపీపీ విజయలక్ష్మీచందు గౌడ్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు తోడేటి దావీద్, మునిగాల సుధాకర్, మాజీ ఉపసర్పంచ్ కిట్టుగౌడ్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు లింగాల ప్రశాంత్, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గణవేణి మల్లేశ్, పాకాల నారాయణ, గొల్లపల్లి నరేశ్, రంజిత్, నరేశ్, శ్రీను, ప్రశాంత్ గ్రామస్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, జనవరి 15: నగరంలో కొత్తగా 11కేవీ లైన్, డీటీఆర్ పనులు చేపడుతున్నందున గురువారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సాయి కృష్ణ థియేటర్ ఏరియా, గీతా భవన్, పోలీస్ హెడ్ క్వార్టర్స్, ముకరంపుర, జిల్లా పరిషత్ ఏరియాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-1 ఏడీఈ పంజాల శ్రీనివాస్ గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ప్రతిభావంతులైన విద్యార్థులకు ఆర్థికసాయం

కమాన్‌చౌరస్తా, జనవరి 15: జిల్లాలోని కేజీబీవీల్లో చదువుతూ టెన్త్ ఎడ్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉన్నత చదువుల కోసం దాతల సహకారంతో కలెక్టర్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, చొప్పదండి కేజీబీవీకి చెందిన శ్రీహిత, గంగాధర కేజీబీవీకి చెందిన సింధూజకు రూ. 25వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చెక్కులు అందజేసినట్లు తెలిపారు. విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువుల్లో రాణించాలని సూచించారు. కార్యక్రమంలో దేవంపల్లి జీహెచ్ఎం వీవీ సత్యనారాయణ, ఎంఈవో ప్రభాకర్ రావు, సీసీడీవో కృపారాణి, విద్యార్థులు పాల్గొన్నారు.

సౌత్‌జోన్ క్రికెట్ పోటీలకు ఎంపిక

రిత్విక్ సూర్య

కొత్తపల్లి, జనవరి 15 : యూనివర్సిటీ ఆఫ్ మద్రాస్‌లో ఈనెల 16 నుంచి 21 వరకు జరుగనున్న సౌత్ జోన్ యూనివర్సిటీ క్రికెట్ పోటీలకు రిత్విక్ సూర్య ఎంపికయ్యాడు. నిగమా ఫిజికల్ ఎడ్యుకేషన్ కళాశాలలో అతడు రెండో సంవత్సరం చదువుతున్నాడు. ఇటీవల శాతవాహన యూనివర్సిటీ ఆధ్వర్యంలో జరిగిన అంతర్గత కళాశాలల క్రికెట్ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ చూపి, శాతవాహన యూనివర్సిటీ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. కళాశాల ప్రిన్సిపాల్ సంపత్, అధ్యాపకులు రిత్విక్ సూర్యను అభినందించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

గంగాధర, జనవరి 15 : రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుమలు సత్తా